పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 26.4.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 16+4 Pages: 16+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 321 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




కౌంట్‌డౌన్ 1

# కర్తవ్య దీక్షా సమయం

తెలంగాణ ప్రజల తోడు నీడగా భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) 25 ఏండ్ల ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని, రజతోత్సవానికి సిద్ధమైన చరిత్రాత్మక సన్నివేశమిది. తెలంగాణ మేలు కోసం, తెలంగాణలో పుట్టి, తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా నిలిచి, పోరాడి గెలిచి, తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా అనితర సాధ్యమైన పరిపాలన సాగించి, తెలంగాణ పార్టీగా ఇంటింటికీ చేరి, 25 ఏండ్లుగా ప్రజల గుండె గుడిలో కొలువై, చెక్కు చెదరని రాజకీయ శక్తిగా నిలవడమనేది అనుకున్నంత ఆషామాషీగా, అంత అలవోకగా జరిగిందేమీ కాదు. బీఆర్‌ఎస్, దాని నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఎదుర్కొన్నంత ప్రతికూలతను, అణచివేతను, దూషణను, ఏడున్నర దశాబ్దాల స్వతంత్ర భారత చరిత్రలో మరే రాజకీయ పార్టీ లేదా దాని రథ సారథి ఎదుర్కొనలేదంటే అతిశయోక్తి కాదు. బీఆర్‌ఎస్ ఎట్ల పుట్టింది? ఉద్యమాన్ని కేసీఆర్ ఎంత వైవిధ్యంగా నడిపారు? ప్రత్యేక రాష్ట్రం ఎట్ల సాకారమైంది? పదేండ్లలో అద్భుతమైన ప్రగతి ఎట్ల సాధ్యమైంది? ఇదంతా మన కండ్ల ముందే జరిగిన మహత్తర చరిత్ర. మళ్లీ చెప్తే చర్విత చర్వణం! ఇప్పుడు మన ముందున్న సందేహం.. రజతోత్సవం కేవలం సంబురాల సమయమా? లేక అంతకుమించి ఇంకేమైనా ఉన్నదా?

ఒకప్పుడు ప్రత్యేక రాజ్యంగా ఉన్న తెలంగాణ, కాల ప్రవాహంలో ఒకానొక రాష్ట్రమై, తర్వాత కేవలం ఉప ప్రాంతమై ఉనికినే కోల్పోయే ఉత్పాతాన్ని ఎదుర్కొంటున్న ప్రమాదభరిత వాతావరణంలో కేసీఆర్ ఉద్యమ జెండాఎత్తుకున్నరు. తమిళనాడులో ద్రవిడ ఉద్యమాన్ని పరివ్యాప్తం చేసిన అన్నాదురై తరహాలో, అక్కడాఇక్కడా చెల్లాచెదురుగా ఉన్న తెలంగాణ భావజాలాన్ని ముద్దగా చేసి, అఖండ శక్తిగా మలిచారు. మూడు కోట్ల మంది ఆవేశాన్ని గుట్టుగా తన గుండెలో దాచుకుని, వారి ఆగ్రహాన్ని సభల్లోకి పొదిగి, వారి ఆక్రోశంలోకి తనకు తానై ఒదిగి, తెలంగాణ ఉక్రోషాన్ని ఉరకలెత్తే ఉపన్యాసంగా మార్చి, బతుకు బంధాలనే ఉద్యమ రూపాలుగా మలిచి, ఆటుపోట్లకు ఎదురునిలిచి, విజయ తీరంలో తెలంగాణను నిలిపిన తెగువ కేసీఆర్‌ది! బీఆర్‌ఎస్ రజతోత్సవం... ఓపికగా ఎత్తులకు పైఎత్తులు వేసి పోరాడే తత్వం మనలో ఇంకా ఉన్నదా? ఉడిగిపోయిందా? అని తరచిచూసుకునే సందర్భం.




తిగుళ్ల కృష్ణమూర్తి
సంపాదకుడు- నమస్తే తెలంగాణ


1969 ఉద్యమం అణగారిపోయిన తర్వాత, ఇక ఎప్పటికైనా తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించగల నాయకుడు వస్తాడా? అని ముక్కోటి దేహాలు ముప్పిరిగొన్న సందేహాలతో వెతుకుతున్న తరుణంలో, నేనున్నానంటూ వచ్చి, వెనుకబడిన వేదనలో నుంచి గులాబీ జెండాను రెపరెపలాడించి, తెలంగాణను ఊగించి, ఉరికించి, ప్రేమించి, శాసించి, గెలిపించిన నాయకుడు కేసీఆర్. బీఆర్‌ఎస్ ప్రస్థానం ప్రారంభమైన రోజు దేశంలోని అన్ని పార్టీలూ తెలంగాణకు వ్యతిరేకం. పద్నాలుగేండ్ల ఉద్యమం తర్వాత దేశంలోని దాదాపు అన్ని పార్టీలూ తెలంగాణకు అనుకూలం. పార్టీలైనా, వ్యవస్థలైనా, రాజకీయమైనా తెలంగాణకు అనుకూలంగా మారవలసిందే అనే అనివార్యతను సృష్టించిన వ్యూహకర్త కేసీఆర్. బీఆర్‌ఎస్ రజతోత్సవం... కేసీఆర్ నేర్పించిన వ్యూహ చతురత మనలో ఇంకా మిగిలి ఉన్నదా? ఉద్యమంతోనే మాయమైపోయిందా? అని ప్రశ్నించుకునే సందర్భం.

గుప్పెడు మందితో మొదలైన ఉద్యమాన్ని ఉప్పెనగా ఎలా మార్చవచ్చో చూపించిన నేర్పరి కేసీఆర్. ధన బలానికి జన బలంతో జవాబు ఎలా చెప్పాలో చూపించిన సాహసి కేసీఆర్. పెద్దగా వనరులు లేకున్నా వ్యూహం ఉంటే విజయం సాధ్యమేనని నిరూపించిన దార్శనికుడు కేసీఆర్. మాట, పాట, ఆటలతోనూ ఢిల్లీ కోటలను బద్దలు కొట్టి, కావాల్సిన ఫలితాన్ని గుంజుకోవచ్చని, కాటగల్సిన రాష్ట్రాన్ని మళ్లీ వెతికి పట్టుకోవచ్చని రుజువుచేసిన పోటుగాడు కేసీఆర్. కవులలో కవిగా, కళాకారుల్లో కళాకారుడిగా, పాత్రికేయుల్లో పాత్రికేయుడిగా, ఉద్యమకారుల్లో ఉద్యమకారుడిగా, నాయకుల్లో నాయకుడిగా కలిసిపోయి, గమనాన్ని వీడకుండా, గమ్యాన్ని మరువకుండా లక్ష్యాన్ని చేరడం ఎట్లాగో చూపిన చుక్కాని కేసీఆర్. బీఆర్‌ఎస్ రజతోత్సవం... కేసీఆర్ చూపించినవన్నీ కాకున్నా, కనీసం తెలంగాణవాదుల్లో తెలంగాణ వాదిగానైనా మనం ఉన్నామా? అని ఎవరికి వారుగా తేల్చుకునే సందర్భం.

ప్రజా సమూహంగా కలిసికట్టుగా కలబడినప్పుడల్లా తెలంగాణ ఎదురులేని విజయం సాధించింది. తడబడి విడిపోయిన ప్రతిసారీ విషమ స్థితిలోకి జారుకున్నది. తొందరపాటులో 'ఎవరు మన? ఎవరు పరాయి?' అని తేల్చుకోవడంలో తికమకపడ్డ అన్నిసార్లూ తెలంగాణ కకావికలమయ్యింది. 13 ఏండ్ల వీరోచిత ఉద్యమం, 10 ఏండ్ల వైభవోపేత పాలన తర్వాత కూడా తెలంగాణ ఇప్పుడు మళ్లీ చౌరస్తాలో నిలబడి, దిక్కులు చూడాల్సిన స్థితికి చేరుకున్నదంటే కారణం అదే. కేసీఆర్ స్థాపించిన బీఆర్‌ఎస్ కేవలం రాజకీయ పార్టీ కాదు. అది మూడున్నర కోట్ల మందిని ఒక్క తాటి మీదికి తెచ్చిన వేదిక. తెలంగాణ ప్రజలు తమను తాము పరిపాలించుకోవాలనే ఉమ్మడి ఆకాంక్షకు రాజకీయ వ్యక్తీకరణగా ఆవిర్భవించిన బీఆర్‌ఎస్‌ను మరిచి, కొత్త ముసుగులో వచ్చిన వలసవాదపు సుడిగాలిని నమ్ముకోవడం వల్లే తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకున్నది. బీఆర్‌ఎస్ రజతోత్సవం... ఈ పరీక్షా సమయం నుంచి బయటపడే దీక్షాదక్షత మనకు ఉన్నదా? లేదా? అని సమీక్షించుకునే సందర్భం.

మలిదశ ఉద్యమం మొదలైన 25 ఏండ్ల తర్వాత, రాష్ట్రం ఏర్పడిన 11 ఏండ్ల తర్వాత తెలంగాణ ఇప్పుడు మళ్లీ మొదటికొచ్చింది. పదేండ్ల వెలుగులో నుంచి జారిపోయి పద్నాలుగుకు ముందున్న చీకటిలో చిక్కుకున్నది. నిన్నటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోలేని ఇబ్బందిలో ఇరుక్కున్నది. అందులో తప్పెవరిది? ఒప్పెవరిది? అని తర్జనభర్జన పడాల్సిన తరుణం కాదిది. చేయగలిగినంత మంచి చేసిన కేసీఆర్ ఒకవైపు. చేయకూడనంత చెడు చేస్తున్న కాంగ్రెస్ మరోవైపు. కావాల్సింది సమీక్ష కాదు. 'బతుకులను కాలుస్తున్న, కూలుస్తున్న ఈ మలుపు నుంచి బయటపడటం ఎట్ల? కలుపు మొక్కలను ఏరేయడం ఎట్ల? రేపటి మన తెలంగాణను నిలబెట్టుకోవడం ఎట్ల?' అని మథనం చేయాల్సిన సమయమిది. బీఆర్‌ఎస్ రజతోత్సవం.. మన కర్తవ్య పరాయణతను కాచి వడబోస్తున్న సందర్భం.

'అన్నా కేసీఆర్ అన్నా! నువ్వు రావాలన్నా' అని పెడబొబ్బలు పెడితే దబ్బున అరుగు మీంచి లేచి రావడానికి ఇది ఉద్యమ సమయం కాదు. ప్రజాస్వామ్యం. రాజకీయాలు, ఓట్లు, సీట్లు, ఎన్నికలు, ప్రభుత్వాలు సవ్వాశేరు నిబంధనలు, సవాలక్ష నిర్బంధాలు! కేసీఆర్ మళ్లీ మనకోసం మన దగ్గరకు రావాలంటే, ముందు మనం కేసీఆర్ దగ్గరికి పోవాలి. బీఆర్‌ఎస్ రజతోత్సవం... 2001లో పార్టీ పెట్టి పది నాళ్లు కాకముందే, కరీంనగర్ సింహగర్జనకు పిలిచినా పిల్వకున్నా, ఎడ్ల బండ్లు కట్టుకుని ఎగురుకుంటూ దుంకుకుంటూ పోయిన ఆప్యాయత మనలో ఇంకా మిగిలే ఉన్నదా? లేదా? అని తడిమి చూసుకునే సందర్భం.

ఇది తెలంగాణ మరోసారి దీక్ష బూనాల్సిన సమయం. 25 ఏండ్లలో మన కండ్ల ముందు ఏం జరిగిందో మననం చేసుకుని కదలాల్సిన సమయం. రైతుల కోసం చేసిన మంచిని, ఇచ్చిన పథకాలను తిరిగి తెచ్చుకునేందుకు పోరాడాల్సిన సమయం. నదీ జలాల్లో మరోసారి మన వాటా కొల్లగొట్టబడకుండా కాపాడుకోవాల్సిన సమయం. మన ఉమ్మడి ఆస్తి అయిన ప్రభుత్వ భూములను కాపాడుకునేందుకు ఒత్తిడి తేవాల్సిన సమయం. మన సొత్తుతో మనం కట్టుకున్న మన ప్రాజెక్టులు మళ్లీ వాడకంలో పెట్టేలా డిమాండ్ చేయాల్సిన సమయం. మన పల్లెను, పట్నాన్ని మళ్లీ గాడిన పెట్టేందుకు కర్రుగాల్చి వాతపెట్టాల్సిన సమయం. ఢిల్లీ గులాములకు వారి స్థానమేమిటో చూపించాల్సిన సమయం. దొంగ హామీలిచ్చి అధికారంలోకి వచ్చి, 'బోడి మల్లన్నా' అని తెడ్డు చూపించేవాళ్లకు.. తిరగబడ్డ తెలంగాణ సరైన గుణపాఠం నేర్పిందిరా! అని దేశానికి చాటిచెప్పాల్సిన సమయం.

బీఆర్‌ఎస్ రజతోత్సవం.. కష్టపడి తెచ్చుకున్న తెలంగాణ తల్లై పోతుంటే మనం చూస్తూ కూర్చుంటామా? అని తెగించి అడుగుతున్న సందర్భం. తెలంగాణ పరిరక్షణ కోసం మనం మరో ఉద్యమానికి సిద్ధులమై, సన్నద్ధులమై, కంకణ బద్ధులమై కదలగలమా? అని ఆరాతీస్తున్న సందర్భం. మన గుండెల్లో కేసీఆర్ నాటిన తెలంగాణ పోరాట పటిమ మిగిలే ఉన్నదా? అని నిలదీస్తున్న సందర్భం. ఒక సమాజంగా, సమూహంగా తెలంగాణ వాదులందరూ ఒక ప్రశ్న వేసుకోవాల్సిన సందర్భం..

**మరో విముక్తి పోరాటానికి మనం సిద్ధంగా ఉన్నామా?**

## చలో వరంగల్!!





శుక్రవారం కశ్మీర్‌లో పరిస్థితిని సమీక్షిస్తున్న ఆర్మీ చీఫ్.. సరిహద్దులో భారత భద్రతా బలగాలు

# సరిహద్దులో ఉద్రిక్తత

## ఎల్వోసీ వెంబడి కాల్పులకు తెగబడ్డ పాక్




పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నల్లబ్యాడ్జీలు ధరించి కొవ్వొత్తులతో ర్యాలీ తీస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు

- సమర్థంగా తిప్పికొట్టిన భారత సేనలు
- భారత్-పాక్ సరిహద్దులు మూసివేత
- కశ్మీర్ అంతటా బలగాల మోహరింపు
- పారామిలిటరీ బలగాలకు సెలవులు రద్దు
- ఎల్వోసీకి భారీగా పాకిస్థాన్ బలగాలు
- అఫ్గాన్, బలూచ్ సరిహద్దుల నుంచి తరలింపు

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాక్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ కాల్పులకు తెగబడగా, భారత సైనికులు సమర్థంగా తిప్పికొట్టారు. జమ్ముకశ్మీర్‌లో భారీగా బలగాలను మోహరించారు. ఉగ్రమూకలను ఏరివేసేందుకు ఇళ్లు, అడవులను జల్లెడ పడుతున్నారు. బందిపొరాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లల్లీని భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. మరోవైపు, పారామిలిటరీ బలగాలకు రక్షణ శాఖ సెలవులను రద్దు చేసింది. సెలవుల్లో ఉన్న వారు వెంటనే రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. పాకిస్థాన్ జాతీయులను గుర్తించి, వెంటనే వారి స్వదేశానికి పంపించివేయాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఆదేశించారు. మరోవైపు పాకిస్థాన్ కూడా ఎల్వోసీ వెంబడి భారీగా సైనికులను మోహరిస్తున్నది. బలూచ్, అఫ్గాన్ సరిహద్దుల్లో మోహరించిన జవాన్లను కూడా ఎల్వోసీకి తరలిస్తున్నది. › IV



### బందిపొరాలో ఎన్‌కౌంటర్

లష్కరే టాప్ కమాండర్ హతం › IV

### ఉగ్రదాడి సిగ్గుచేటు!

- ఈ దాడితో పాకిస్థాన్ మన చెంపపై చాచి కొట్టింది
- ప్రకటనలు, ఊహా చిత్రాలతో సరిపెట్టడమేంటి?
- రిక్రూట్‌మెంట్ లేకపోవడంతోనే ఆర్మీ బలహీనం
- పహల్గాం ఉగ్రదాడికి నిఘా వైఫల్యమే కారణం › IV
- బీజేపీ సర్కారుపై మాజీ ఆర్మీ చీఫ్‌ల మండిపాటు
- ఉగ్రవాదం అంతమైందన్నారు.. ఇదేంటి?: పవార్

### మా దేశంలో ఉగ్రవాదులు ఉన్నది నిజమే

- వారికి నిధులు, శిక్షణ వాస్తవమే
- అమెరికా కోసమే ఈ చెత్త పనులు
- అంగీకరించిన పాక్ రక్షణ మంత్రి
- భారత్ దాడి చేస్తే, ఈ సారి పూర్తి యుద్ధమేనని వ్యాఖ్య › IV

### బీఎస్‌ఎఫ్ జవాన్ అప్పగింతకు పాక్ నిరాకరణ

మూడో రోజూ జరగని చర్చలు

తమ కుమారుడిని క్షేమంగా తీసుకురావాలని తండ్రి అభ్యర్థన › IV

# కాపీ పేస్ట్ నివేదిక!

**అంతా ఊహాజనితం.. ఊకదంపుడే!**

- వివరణలు, సూచనలు, కొత్త విషయాల్లేవ్
- కాళేశ్వరంపై ఎన్‌డీఎస్‌ఏ అసంబద్ధ నివేదిక
- విలువైన కాలం వృథా, ఇక మిగిలింది పది నెలలే
- రిపోర్టుపై రాష్ట్ర ఇంజినీర్లు, నిపుణుల అసహనం
- తాము చేసిన సూచనలే ఇచ్చారని అసంతృప్తి
- పరీక్షల నిర్వహణ ఇప్పట్లో అసాధ్యమని వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 25 (నమస్తే తెలంగాణ): మేడిగడ్డ బరాజ్ పునరుద్ధరణకు సంబంధించి ఎన్‌డీఎస్‌ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికపై రాష్ట్ర ఇంజినీర్లు తీవ్ర అసహనం వ్యక్తంచేస్తున్నారు. పిల్లర్ కుంగడానికి స్పష్టమైన కారణాలను తెలపకుండా, సూచనలు చేయకుండా, ఊహాజనితమైన, అసంబద్ధమైన అంశాలనే ప్రస్తావించిందని కొట్టిపడేస్తున్నారు. మరమ్మతు పనులకు తాము ఎప్పుడో సూచించిన అంశాలనే మార్గదర్శకాల పేరిట జారీ చేశారు తప్ప అందులో కొత్తగా ఏమీ లేదని విమర్శిస్తున్నారు. అదీగాక విలువైన సమయాన్ని వృథా చేశారని, వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో నివేదిక విడుదల చేసి మరికొన్ని పరీక్షలను నిర్వహించాలని, పనులను పూర్తి చేయాలని ఆదేశించడంపై విమర్శలు గుప్పిస్తున్నారు. మేడిగడ్డ బరాజ్ 7వ బ్లాక్‌లోని 20 పిల్లర్ కుంగుబాటునకు గురైన వెంటనే రెండు రోజుల్లోనే ఆగమేఘాల మీద ఎన్‌డీఎస్‌ఏ అధికారుల బృందం రాష్ట్రానికి విచ్చేసింది. వారం తిరగకముందే, ఎలాంటి పరీక్షలను నిర్వహించకుండానే బరాజ్ › 7వ పేజీలో




ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అనర్హులను ఎంపిక చేశారని ఎల్లక్కపేటలో కాంగ్రెస్ నేతను నిలదీస్తున్న మహిళలు

### పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వరా?

- పూరి గుడిసెలు, తాటాకు ఇండ్లలో ఉన్నోళ్లం అనర్హులమా?
- అశ్వారావుపేటలో అధికారులను నిలదీసిన నిరుపేదలు
- అర్హుల ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయని
- జాతీయ రహదారిపై ఎల్లక్కపేటవాసుల రాస్తారోకో
- ఇల్లు మంజూరుకు రూ.10వేలు అడుగుతున్నరు
- ఎమ్మెల్యే వెంకట్రావుకు కాంగ్రెస్ కార్యకర్త ఫిర్యాదు
- మాకు నచ్చినోళ్లకే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తం
- మక్తల్‌లో అర్హులపై కాంగ్రెస్ నేత చిందులు › 7

### కార్మిక స్వేదంతో సమ్మిట్ సోకులు!



- కాలంచెల్లిన జీవోకు జీవం పోసి కార్మిక సంక్షేమ నిధి నుంచి రూ.300 కోట్లు డ్రా
- అదే సొమ్ములోంచి రూ.30 కోట్లు భారత్ సమ్మిట్ కోసం ఖర్చు చేస్తున్న సర్కారు
- సమగ్ర విచారణకు కార్మిక సంఘాల డిమాండ్
- 100 దేశాల ప్రతినిధులతో భారత్ సమ్మిట్ ప్రారంభమైనట్టు ప్రకటించిన నిర్వాహకులు
- ఏఐసీసీ ప్రతిపాదిత భారత్ సమ్మిట్‌ను నెత్తికెత్తుకున్న తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్, ఏప్రిల్ 25 (నమస్తే తెలంగాణ): కార్మిక సంక్షేమ నిధిని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డదారిలో వినియోగిస్తున్నదా? కార్మికుల సంక్షేమం కోసమే వాడాల్సిన డబ్బును దారిమళ్లించి భారత్ సమ్మిట్ సదస్సు నిర్వహణ కోసం ఖర్చు పెడుతున్నదా? వివాహ కానుక పథకం కోసం కార్మికులు పెట్టుకున్న 600 అర్జీలను పక్కనపెట్టి మరీ సంక్షేమ నిధి నిధులను పక్కకు మళ్లించారా? ఒక్క రూపాయి కూడా పారిశ్రామిక పెట్టుబడులకు › 7వ పేజీలో

### హెచ్‌సీయూ భూములను పరిరక్షించండి

- క్యాంపస్ నుంచి పోలీసు బలగాలను వెనక్కిపంపాలి
- యూనివర్సిటీ భూములను రిజిస్ట్రేషన్ చేయించాలి
- అకడమిక్ కౌన్సిల్ మీటింగ్‌లో విద్యార్థుల డిమాండ్

హైదరాబాద్ సిటీబ్యూరో, ఏప్రిల్ 25 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను పరిరక్షించాలని హెచ్‌సీయూ స్టూడెంట్స్ యూనియన్ నేతలు అకడమిక్ కౌన్సిల్ సమావేశంలో అడ్మినిస్ట్రేషన్ విభాగాన్ని కోరారు. వర్సిటీలోని విధానపరమైన నిర్ణయాలు, కార్యాచరణపై నిర్వహించే అకడమిక్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం జరిగింది. 400 ఎకరాల్లో కాంగ్రెస్ సర్కార్ పర్యావరణ, జీవవైవిధ్య విధ్వంసానికి పాల్పడిందని సమావేశంలో విద్యార్థి నేతలు › 7వ పేజీలో

### వైద్యశాఖలో 'అబాస్' చిచ్చు

- ఫేస్ రికగ్నైజేషన్, జియోట్యాగింగ్‌పై వైద్యుల వ్యతిరేకత
- డాటాప్రైవసీకి విరుద్ధమైన విధానమంటూ మండిపాటు
- వైద్యుల మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం › 10
- డుమ్మా కొట్టే డాక్టర్లకు చెక్‌పెట్టేందుకే అంటున్న సర్కారు